# ఓ.కే! పెసరట్టు మీ చోట్టు

అవధానుల సుధాకరరావు

**డి**సెంబర్ 31, చలి, చలిగా వున్న రాత్రి తొమ్మిది గంటల సమయం. 'లవ్ స్పాట్' పిజ్జా కార్నర్ రంగు రంగుల దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. లోపల హుషారైన సంగీతం, అందమైన అలంకారం ప్రేమికులని పరవశింప చేస్తూ, మరో లోకంలోకి తీసుకెళ్తోంది.

''దద్దోజనం దొరుకుతుందా?'' ప్రసాదరావు అడిగిన ప్రశ్నకి-

''ఇది ఏ గ్రహం నుంచి దిగిన శాల్తీరా, బాబూ...'' అనుకుంటూ ఎగాదిగా చూశాడు. ఆర్డర్ తీసుకునే అతను.



గాయత్రి చొరవ తీసుకుని ''టూ ప్లేట్స్ మంచూరియా, నూడిల్స్ వన్‌ప్లేట్, రెండు కోక్' తెమ్మని ఆర్డర్ చెప్పింది.

ఆమె అత్యాధునికంగా వుంది. టైట్ జీన్స్, కురచగా వున్న టాప్... పందొమ్మిదేళ్ళ వయసులో ఆడపిల్ల పరువాలు ఎలా వుంటాయో ప్రస్ఫుటం చేస్తోందామె వస్త్రధారణ. విరబోసుకున్న జుత్తు...

గులాబి రంగు లిప్‌స్టిక్ కుర్రకారుని వెర్రెత్తించేలా వున్నాయి.

''ప్రసూ! ఇప్పుడు తీరిగ్గా చెప్పు.. ఏంటి విశేషాలు?'' అడిగిందామె ఉల్లాసం, విలాసం కలగలసిన ధోరణిలో.

ప్రసాదరావు తక్కున -''ఇంటి దగ్గర మా బామ్మ ఒక్కతినే వదిలేసి రావడం నాకు నచ్చ లేదు. ఆవిణ్ణి కూడా ఇక్కడికి తీసు

కొచ్చి వుంటే బావుండేది.'' అన్నాడు.

''బయట చలి చంపేస్తోంది. నీకెలా అన్పిస్తోంది'' కళ్ళలోకి చూస్తూ అడిగింది... ఎలాగైనా దారిలోకి తేవాలని... ధోరణి మార్చాలని.

''అవును గాయత్రీ! మనం పడుచు వాళ్ళం. చలినీ, ఎండనూ తట్టుకోగలం. కాని, మా బామ్మ లాంటి ఏజ్‌డ్ పర్సన్స్‌కి చాలా కష్టం...''

''చలిమిడి ముద్దనే మాట ఎప్పుడయినా విన్నావా?'' ఉక్రోషంగా అడిగింది.

''భలే దానివే! వినడమేమిటి...చిన్నప్పుడు భలే ఇష్టంగా తినే వాణ్ణి...'' ఉత్సాహంగా చెబుతూ, అదే ఊపుమీద '' నీకొకటి తెల్సా?'' అనడిగాడు.

''ఏంటది?'' అందామె చాలా మామూలుగా.

''ఇప్పటికీ నేను చద్దెన్నం ఇష్టంగా తింటాను. ఆరోగ్యానికెంతో మంచిదట....''

''ఏంటాలోచిస్తున్నావు?'' ఆమేం మాట్లాడకపోవడంతో, తనే అడిగేడు కొద్దిసేపటి తర్వాత.

గాయత్రి సూటిగా చూస్తూ అంది– ''నిన్ను జూలో పెట్టాలా, లేక సాలార్‌జంగ్ మ్యూజియంకి తరలించాలా అని తర్కించుకుంటున్నాను.'' నింపాదిగా చెప్పింది.

''టూ మచ్....'' చిన్నబుచ్చుకుంటూ అన్నాడు.

''కాకపోతే ఏంటి మరి? ప్రేమలోకం లాంటి అద్భుతమైన ప్లేస్ కొచ్చి, చుట్టూ వున్న ప్రేమికులు ఎంత ఎంజాయ్ చేస్తున్నారో గమనించకుండా,,,,గాళ్ ఫ్రెండ్‌తో ఉత్తట్రాష్ మాట్లాడతావా...?'' కొంచెం కోపంగానే చెప్పింది.

ప్రసాదరావు ఆమె మనసునర్థం చేసుకుని సరదా ధోరణిలోకొచ్చాడు.

''నేను మరీ అంత అమాయకుణ్ణేం కాను. అవకాశమిచ్చి, ఆదమరిస్తే...నీకేనష్టం...''

''అదే నాకు ఇష్టం...'' అంటూ నీదే ఆలస్యం.. నేను రెడీ అన్నట్లు కవ్వింపుగా చూసింది.

''ఆడపిల్లకి హద్దులున్నాయి.''

''ముద్దుల కోసం పెదాలున్నట్లుగానా..''

''ఇదిగో... ఎటుతిరిగి – నువ్వు సంభాషణ అటు మళ్లిస్తున్నావేంటి?''

''నా ఇరవై ఏళ్ళ ఈడునడుగా ప్రశ్న'' గడుసుగా అంది.

''వయసుకి నోరుందా?''

''మనసుకి భావాలుంటాయి బావా'' అల్లరిగా అన్నది. ఆమె తినడం పూర్తయింది. ప్రసాదరావు బిల్ పే చేశాడు. చేతిలో చెయ్యి కలిపి ఇద్దరూ బయటకొచ్చారు. అతను నెక్లెస్ రోడ్ మీద బైక్‌ని వేగంగా నడుపుతుంటే.. గాయత్రి బాగా హత్తుకుపోయి కూర్చుంది. ఆమె పరువాలు పూలగుత్తుల్లా తగులుతుంటే.. మత్తుగా, గమ్మత్తుగా వుందతనికి. గుండెలో ఏదో గారడి.

''చలి చంపేస్తోంది...'' అంది.

''కాస్త ఓపిక పట్టు...''

''నిజంగానా?'' ఆశగా అందామె ఏదో ఊహించుకుని.

''నిజమే. ఐదు నిముషాల్లో నిన్ను లేడీస్ హాస్టల్ దగ్గర దింపుతాను. లోపలికెళ్లి రగ్గు కప్పుకుని పడుకో ఎంచక్కా...''

''సిగ్గులేదూ?''

''ఈ చలికాలం రగ్గుతో అవసరం కాని, అదెందుకు?''

''ఎక్కడ నేర్చుకున్నావు మాటలు?'' చెవి నులుముతూ అడిగింది.

''అందరూ అమ్మ దగ్గరే తొలి పలుకులు నేర్చుకుంటారు. ఈ చిలకమ్మ టీచరమ్మాయి నాకు వలపు పాఠం నేర్పుతుందేమో...''

''మొద్దబ్బాయికి అడ్మిషనెవరిస్తారబ్బా...''

''ముద్దు చేసి నేర్పితే...మొనగాడినైపోతా...''

''కాదనకమ్మీ'' బతిమాలాడు.

''ప్రవేశపరీక్షలో నెగ్గుతావా?''

''ప్రొబేషనూ పూర్తి చేస్తా'' అతను.

''ప్రగల్భాలొద్దు..''

''పరీక్షించు..ప్రతిభ చూపుతా'' మాటల సయ్యాటలు సాగుతున్నాయి. బైక్ ప్రయాణం బావుంది ఇద్దరికీ. వెన్నెల వానలో తడుస్తున్నారు. వలపు విహారంలో మునకలవుతున్నారు.

''ఇదిగో అబ్బాయ్! మాటలతో కోటలు కడదామని చూస్తున్నావా?'' బహుమతిగా నాకేమిస్తావు?'' అనే భావంతో అంది.

''అలాంటి వాణ్ణికాను. తాజ్‌మహల్ కట్టే తాహతు లేదు.'' అని క్షణమాగి...తాళి కట్టనా..''

''అబ్బో
అంత మొనగానివా?''
అంటూ చెయ్యి లేపి, మీదికొచ్చిన
ఆ అగంతకుణ్ని దవడ మీద చాచి
ఒక్కటి కొట్టాడు ప్రసాద్. అంతే. రెండు
పళ్ళు రాలి, రక్తం బొట్లు బొటాబొటా
కారసాగింది. వాడు భయ
భ్రాంతుడయ్యాడు.

అన్నాడు తక్కున.

''ఎన్టీఆర్ గార్డెన్ దగ్గర బైక్ పక్కన పార్క్ చేశాడు. ఇద్దరూ దిగి, ఓ బల్ల మీద కూర్చున్నారు. గాయత్రి అతని ఒడిలో వాలిపోయింది.

''ఏవన్నా మాట్లాడు ప్రసూ!'' అందామె ప్రేమమైకంతో.

''మా అటెండర్ వెంకన్న తెలుసుగా నీకు.. బాగా జలుబు చేసింది పాపం. రేపు న్యూ ఇయర్ కదా! తగ్గితే బావుణ్ణు''

''రేపు అపోలోకి తీసుకెళ్దాం..గాని..'' అక్కసు నాపుకుంటూ మళ్లీ అంది...

''నీకేమన్పిస్తోందిప్పుడు?''

''బతాణీలమ్మే కుర్రాడు ప్రత్యక్షమయితే బావుండునని''

''బుద్ధుందా?''

''అబ్బ..నీతో ఏది మాట్లాడినా చిక్కేనే! సరే..టాపిక్ మారుస్తా. వచ్చే నెల మా బామ్మ డెబ్బై ఏడవ బర్త్ డే. అప్పటికి మన పెళ్లి కూడా అయిపోతుంది కదా!

ఇద్దరం కలిసి చాలా గ్రాండ్‌గా ఆ ఫంక్షన్ జరపాలి. అర్థమైందా?''

గాయత్రి లేచి గబగబా నడిచి వెళ్తుంటే అతను కంగారుగా అనుసరిస్తూ '' ఎక్కడికి?'' అనడిగేడు.

''ఈ హింస భరించే కంటే ఆ హుస్సేన్ సాగర్‌లో దూకేటమే హాయి...'' హంసలా వయ్యారంగా సాగే ఆమె నడకకి ముగ్ధుడయ్యాడు ప్రసాదరావు.

ఆమెని ప్రసన్నం చేసుకోవడం కోసం... దగ్గరకు తీసుకుని, కౌగిలించుకున్నాడు.

''సడన్‌గా ఇంత ధైర్యం ఎలా వచ్చింది?''

''మూడ్ వచ్చింది కాబట్టి. నిజంగా నీది గొప్ప స్ట్రక్చర్ గాయు! బ్యాకు...ఫ్రంటు.. దేనికదే బ్రహ్మాండం.. పెళ్లయ్యాక నాకు రోజూ పండగే. ప్రతి రాత్రీ వసంత రాత్రే....''

''అబ్బో చాలా స్పీడుమీదున్నావే...'' బిడియపడటం ఆమె వంతయిందిప్పుడు.

''సిగ్గులో నువు భలే అందంగా ఉన్నావు. ఇప్పుడే తాళి కట్టెయ్యాలనిపిస్తోంది...''

''తవరు కాస్త గుర్రాన్ని కట్టెయ్యాలి. లేడికి లేచిందే పరుగని ఊరకే అనలేదు...''

ముదురాకు పచ్చ రంగులో వున్న ఓర్వో స్కార్పియో కారు వాళ్లముందునుంచి వెళ్లి మళ్లీ రివర్స్ లో వెనక్కొచ్చి, కీచు మంటూ ఆగింది. కీచకుల్లా ఇద్దరు బలిష్టమయిన యువకులు క్రిందకు దిగేరు. తప్పతాగి ఉన్నారు. కారులోంచి మంచి ఊపుతో సంగీతం విన్పిస్తోంది.

''ఏయ్ పోరీ! వీడితో రోడ్‌సైడ్ రొమాన్సు చాలించి, మా కారెక్కు. మజా చేద్దాం...'' ఒకడన్నాడు.

గాయత్రి భయంతో గట్టిగా లవర్ చెయ్యి పట్టుకుంది.

ప్రసాదరావు వార్నింగ్‌లా చెప్పాడు..''మర్యాదగా వెళ్ళండి. లేదా హాస్పిటల్ పాలవుతారు..'' అని.

''అబ్బో అంత మొనగానివా?'' అంటూ చెయ్యి లేపి, మీదికొచ్చిన ఆ అగంతకుణ్ని దవడ మీద చాచి ఒక్కటి కొట్టాడు ప్రసాద్. అంతే. రెండు పళ్ళు రాలి, రక్తం బొట్లు బొటాబొటా కారసాగింది. వాడు భయ భ్రాంతుడయ్యాడు.

రెండో వ్యక్తి రెచ్చిపోయి, దాడి చెయ్యబోతుంటే... ''ఇంకా బుద్ధి రాలేదా?.. రా.. వెధవా! నీ కోటా నీకూ ఇస్తా. దా మరి...''అంటూ వాడి చెయ్యి విరిచి పట్టుకున్నాడు. వాడు భరించలేని నొప్పితో

''వామ్మో..వాయ్యో..వొదులు బాసూ..'' అంటూ కేకలు పెట్టాడు.

ప్రసాదరావు వాణ్ణి ముందుకు తోసి...''వెళ్ళండి మూర్ఖపు ....కొడుకుల్లారా! ఆడదాని కోసం వేటాడుతూ, అర్ధరాత్రి వెహికల్ తీసుకుని బయల్దేరారా! పోలీసుల కంట బడితే బొక్కలో తోస్తారు. బుద్ధిగా ఇంటికెళ్లి తొంగుని, చావండి...'' అన్నాడు కసిగా.

వాళ్ళు బ్రతుకుజీవుడా అనుకుంటూ బండెక్కి, పారిపోయారు.

గాయత్రి వింతగా కళ్ళింత చేసుకుని చూస్తుంటే '' ఏంటమ్మాయ్? వీడికిన్ని గట్స్ ఉన్నాయాని ఆశ్చర్యపోతున్నావా?...దద్దోజనం తింటాను కదాని, నన్ను మరీ అంత దద్దమ్మ క్రింద జమకడితే ఎలా? ఆ మాటేం గాని.. మనం హనీమూన్ డార్జిలింగ్ వెళితే ఎలా ఉంటుంది డాళింగ్...?''

''ఇక్కడ్నుంచి మనం అర్జంటుగా వెళ్లిపోవడం క్షేమం...''

''ఎందుకంత భయం? ఎంతమంది ఎదవసన్నాసులొచ్చినా ఎదుర్కొంటా కదా...''

గాయత్రి విన్పించుకోలేదు. అతను బైక్ స్టార్ట్ చేశాడు.

***

''థాంక్స్'' అంది గాయత్రి.



## ప్రేమికుడు దొరకలేదు

బాయ్‌ఫ్రెండ్స్‌ని మార్చడంలో స్పెషలిస్ట్ మనీషా కొయిరాలా ఏమంటుందంటే "చిన్నప్పటినుంచి నాకు స్వేచ్ఛ ఎక్కువ. బాయ్‌ఫ్రెండ్స్‌తో తిరిగినా ఇంట్లో ఏమనేవారు కాదు. అయినా నా హద్దులు నాకు తెలుసు. నాకింకా నిజమైన ప్రేమికుడు దొరకలేదు. నా ప్రియుడినుంచి నాకు వజ్రవైఢూర్యాలు అక్కరలేదు. ఎమోషనల్ సపోర్ట్ కావాలి. నన్ను భుజాల మీద మోయనక్కరలేదు. నా బరువుని కాస్త పంచుకుంటే చాలు. నాకు పెళ్లంటే అయిష్టం లేదు. పెళ్ళి పేరుతో మగాడు చెలాయించే అధికారం నాకొద్దు. నేనో మంచి భార్యగా, మంచి తల్లిగా వుండాలి. అదే నా కోరిక" ఇంతకీ మనీషాకి మంచి భర్త దొరుకుతాడా...!

వాళ్లిద్దరూ మినర్వాలో లంచ్ చేస్తున్నారు.

"ఎందుకో?" బాసుంది తింటూ అన్నాడు ప్రసాద్.

"రాత్రి నా కోసం హీరోలా ఫైట్ చేసినందుకు..."

"ఏ మగాడైనా ఆ పని చేస్తాడు. ఇందులో ఘనతేముంది."

"ప్రసూ..." స్పూన్‌తో సూప్ సిప్ చేస్తూ చెప్పింది. "ఆడదాన్ని చూస్తే ఆశెందుకో మగాడికి? ఏదోరకంగా పొందాలని చూస్తాడు. ప్రేమ పేరు చెప్పి మోసం చేసే వాళ్ళూ ఎక్కువయ్యారు. నువ్వు మాత్రం ఎంతో ఉన్నతంగా సంస్కారంతో స్త్రీకి గౌరవం ఇవ్వడం నాకెంతో నచ్చింది....

"ఎందుకు తల్లీ నన్ను ఇబ్బంది పెడ్తావ్."

"నేనా" ఆశ్చర్యంగా అంది.

"అవును. నేను భోజన ప్రియుణ్ణని తెల్సు కదా! ఫుడ్‌కి కూర్చుంటే భారీగా లాగిస్తాను. అలాంటిది.. నువ్విలా హెవీ డైలాగులు చెబుతూ పోతుంటే ఎలా తినేది?"

ఆమె ఫక్కున నవ్వింది తేలిగ్గా. దోసెడు మల్లెలు రాలిన అనుభూతి చెందాడతను.

"అసలే అందంగా వుంటావు. నీ నవ్వు మరింత అందంగా వుంటుంది గాయూ! రేపెలానో ఏమో...?"

"ఏం?" అందామె అర్థం కానట్లు.

"బెడ్‌రూం వదలాలనిపించదు. బయట ప్రపంచం మర్చిపోతాం కదా..."

"ఏయ్..." అందామె కళ్లు పెద్దవి చేసి, బెదిరిస్తున్నట్లు.

భోజనం పూర్తయింది. గాయత్రి ఐస్‌క్రీం తింటూ అన్నది–

"మగాడి ప్రేమలాంటిది.. ఇదికూడా.."

"ఎలా?"

"క్షణాల్లో కరిగిపోతుంది. చెప్పలేనంత మధురంగా వుంటుంది."

"అదేమో నాకు తెలీదు గాని, నాప్రేమ ఎప్పటికీ చెక్కుచెదరదు..." అన్నాడు.

"అబ్బో! ఒట్టేసి చెప్పయితే.."

"ఓ.కే! పెసరట్టుమీదొట్టు" ఠక్కున చెప్పాడు ప్రసాద్.

"పైత్యమా?"

"కోప్పడకు భామా! పలక మీద అక్షరాలు దిద్దుకునే దశ లోనే ఏర్పడింది నాకు – పెసరట్టు మీద అమితమైన ఇష్టం. నోట్లో నీరూరుతుంది. ప్రాణం లేచొస్తుంది. పెసరట్టు పేరు వింటేనే...!"

"పేద్ద గొప్ప! నాకేం నచ్చలేదు..." అలకగా, బుంగమూతిపెట్టి చెప్పింది గాయత్రి.

"ఏం నచ్చలేదు?"

"నీ పెసరట్టు మీదొట్టు..."

"మరెలా చెప్పను?"

"పెదాలమీద ముద్దు పెట్టి..."

అటు యిటు చూసి రెప్పపాటు కాలంలో సుతారంగా ఆమె పెదాలు చుంబించేడతను అపురూపంగా.

"చాలా?"

"ఊహుం..." తల అడ్డంగా ఊపిందామె.

"ఇప్పుడర్థమైంది.

"ఏంటో?"

"అమ్మాయిలు కస్సు బుస్సులాడేది కిస్సుల కోసమన్న మాట!"

"యా..." అంటూ చిరుకోపంతో జుట్టు చెరిపింది. అతని చెవి నులిమింది.

"వాళ్ళు తప్పకుండా ప్రేమికులే అయివుంటారు..."దూరంగా ఓ మూలనుంచి వాళ్ళని గమనిస్తున్న ఒకాయనన్నాడు

వాళ్ళావిడతో.

"మీకెలా తెలుసు"

"ఆ చిలిపితనాలు...అల్లరిపనులు పెళ్లయ్యాక వుండవు కాబట్టి. అప్పుడు మనలా కలహించుకుంటూ కారాలు, మిరియాలు నూరుకోవడమే మిగులుతుంది..." అన్నాడు బరువుగా.

ఆరోజు వాళ్ళ మారేజ్ డే. అభిప్రాయభేదాలతో రోజూ కీచులాటలే. అనురాగంతో ముద్దులాడుకోవడమే వుండదు.

ఆ ప్రేమికుల జంటని చూస్తూ ...తామూ అలా అన్యోన్యంగా వుండటానికి ప్రయత్నించాలనుకున్నారు.

దాంపత్య జీవితమంటే లడాయిలు కాదు. లవ్లీగా వుండటం!

జీవితం అంటే అదే మరి.